మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 17.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12 + 4 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 42 ‖ వెల (Price) రూ.6.50

తొలి ఏకాదశి

బుధవారం, సూర్యోదయం: 5-51, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి రాత్రి 9-02 వరకు. నక్షత్రం: అనురాధ రాత్రి 3-13 వరకు. వర్జ్యం: ఉదయం 6-24 నుంచి ఉదయం 8-04 వరకు. రాహుకాలం: పగలు 12-22 నుంచి పగలు 1-59 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-56 నుంచి పగలు 12-48 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-23 నుంచి సాయంత్రం 6-02 వరకు. మొహర్రం, దేవ శయన ఏకాదశి, చాతుర్మాస్యం ప్రారంభం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

అమెరికా ఉపాధ్యక్ష రేసులో తెలుగింటి అల్లుడు



- రిపబ్లికన్ అభ్యర్థిగా జేడీ వాన్స్
- ఆయన భార్య ఉషా చిలుకూరి
- అధ్యక్ష అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్
- ఇద్దరి పేర్లు అధికారికంగా ప్రకటన

› 7

నలుగురు జవాన్ల వీరమరణం



- జమ్ముకశ్మీర్‌లోని దోడాలో ఎదురుకాల్పులు
- మృతుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవాన్ రాజేశ్

› 7

# జస్టిస్ నర్సింహారెడ్డి రాజీనామా!



సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్



జస్టిస్ జేబీ పార్దీవాలా



జస్టిస్ మనోజ్‌మిశ్రా

## సుప్రీంకోర్టు అభ్యంతరం.. వైదొలగిన జడ్జి

## విద్యుత్తు కమిషన్ బాధ్యతలకు గుడ్‌బై

## నర్సింహారెడ్డి తీరుపై సీజే చంద్రచూడ్ ఆక్షేపణ

- కమిషన్ సారథిగా ఉండి విలేకరుల సమావేశంలో వ్యాఖ్యలా?
- విచారణ పూర్తి కాకుండానే కేసు మెరిట్స్‌లోకి ఎలా వెళ్లారు?
- ఆయన బదులు కమిషన్‌కు మరో జడ్జిని నియమించండి
- రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనం ఆదేశం
- జస్టిస్ నర్సింహారెడ్డి పరిధి దాటడాన్ని తప్పుబట్టిన న్యాయస్థానం
- సుప్రీం వ్యాఖ్యలతో బాధ్యతల నుంచి వైదొలగిన నర్సింహారెడ్డి
- మరొకరి నియామకానికి 22 దాకా సమయం కోరిన సర్కార్
- కేసీఆర్ న్యాయపోరాటం.. విద్యుత్తు విచారణలో మలుపు
- పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది రోహత్గీ వాదనలు

ఢిల్లీ, జూలై 16 (నమస్తే తెలంగాణ): పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, తెలంగాణ విద్యుత్తు విచారణ సంఘం సారథి జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. విచారణ సంఘం సారథిగా ఆయన వ్యవహార శైలిని తీవ్రంగా తప్పుబట్టింది. ఆయనను ఆ బాధ్యతల నుంచి తొలగించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. సుప్రీంకోర్టు తీవ్ర ఆక్షేపణ నేపథ్యంలో జస్టిస్ నర్సింహారెడ్డి, విచారణ సంఘం బాధ్యతల నుంచి వైదొలిగారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతుండగానే ఆయన రాజీనామాను సమర్పించారు. ఈ మేరకు మంగళవారం అనూహ్య, నాటకీయ పరిణామాలు సంభవించాయి. తెలంగాణ ఆవిర్భావం తర్వాత జరిపిన విద్యుత్తు కొనుగోళ్లు-కొత్త విద్యుత్కేంద్రాల నిర్మాణంపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జస్టిస్ నర్సింహారెడ్డి › 2వ పేజీలో

**చీఫ్ జస్టిస్ చంద్రచూడ్:**

న్యాయం జరగడమే కాదు; జరుగుతున్నట్టు కనిపించాలి కూడా. విచారణ సంఘం సారథి ప్రవర్తన కూడా న్యాయబద్ధంగా ఉన్నట్టు కనిపించాలి. ఆయన (జస్టిస్ నర్సింహారెడ్డి) ఒక విచారణ సంఘానికి సారథ్యం వహిస్తున్నారు. విచారిస్తున్న అంశంపై మీడియా సమావేశంలో తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. విచారణాంశం మంచి చెడ్డల గురించే ఆయన మాట్లాడారన్న అభిప్రాయం కలుగుతున్నది. ఇది సరికాదు. ఆయన అట్లా మాట్లాడి ఉండాల్సింది కాదు. ఒక జడ్జి అయి ఉండీ ఆయన ఇట్లా చేయడం తగదు.

**చీఫ్ జస్టిస్ చంద్రచూడ్:**

ఒకవేళ కేసులోని మెరిట్స్ (పూర్వాపరాలు, మంచిచెడ్డల) గురించి కమిషన్‌కు సారథ్యం వహిస్తున్న జడ్జి ఎటువంటి వ్యాఖ్యలు చేయకపోతే అది ఓకే. కానీ ఆయన కేసు మెరిట్స్‌లోకి వెళ్లారు. కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్ కింద ఏర్పాటయ్యే కమిషన్ చేపట్టే విచారణ న్యాయపరమైనది కాదు. ఆయన ఇచ్చే ఆదేశాలేమీ శిరోధార్యం కావు (నాట్ బైండింగ్). కానీ విచారణ సంఘం ఇచ్చే నివేదిక ఒక వ్యక్తి (పిటిషనర్) ప్రతిష్ఠను దెబ్బతీసే అవకాశం ఉన్నది.

**రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ:**

ఈ కమిషన్ విచారణ ఆధారంగా ఎవరిపైనా సివిల్ లేదా క్రిమినల్ ప్రాసిక్యూషన్ ఉండదు. అలా జరపలేం.



# పాస్‌బుక్కే ఫైనల్

## రేషన్‌కార్డులు లేని 6.36 లక్షల మంది రైతులకు కూడా రుణమాఫీ వర్తింపు

## గురువారం సాయంత్రం 4 గంటలకు లక్ష వరకు మాఫీ నిధులు ఖాతాల్లోకి

## రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఆరోగ్యశ్రీ వర్తింపు: సీఎం రేవంత్‌రెడ్డి

- జిల్లాకో ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాంను కలెక్టర్లు రూపొందించాలి
- ఆగస్టు 15లోగా ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం
- ఆర్‌ఎంపీ, పీఎంపీలకు శిక్షణ, సర్టిఫికేషన్‌పై అధ్యయనం
- డ్రగ్స్ కేసుల కోసం చర్లపల్లి జైలులో 'డీ అడిక్షన్ సెంటర్'
- 'పోడు' పట్టా భూముల్లో పండ్ల మొక్కలు నాటాలి
- అడవుల్లో ఖాళీ భూములు గుర్తింపునకు ఏరియల్ సర్వే
- కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రూ. 2 లక్షలకు పైగా ఉన్న రుణం కట్టాల్సిందే: తుమ్మల



హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): భూమి పాసుబుక్‌పై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రూ.2 లక్షల రుణమాఫీ వర్తిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. సచివాలయంలో మంగళవారం నిర్వహించిన కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. కేవలం కుటుంబ నిర్ధారణకే రేషన్‌కార్డును వాడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల రేషన్‌కార్డులు ఉండగా.. రుణాలు ఉన్న రైతు ఖాతాల సంఖ్య 70 లక్షలేనని వెల్లడించారు. రేషన్‌కార్డులు లేని 6.36 లక్షల మందికి రుణాలు ఉన్నాయని, వారికి కూడా రుణమాఫీ వర్తిస్తుందని స్పష్టంచేశారు. రేషన్‌కార్డులు › 6వ పేజీలో

హైదరాబాద్‌లో హత్యలేంది? | నగర సీపీ కొత్తకోటకు సీఎం రేవంత్ తలంటు › 11

# షరతులు ఎత్తేయాలి

## లేదంటే పోరాటం చేస్తం.. అసెంబ్లీని స్తంభింపజేస్తం

- రేషన్‌కార్డు, కుటుంబంలో ఒకరికే అనే షరతు అన్యాయమైనది..!
- పీఎం కిసాన్ అమలు చేస్తే సగం మంది రైతన్నలకు మొండిచెయ్యే
- రైతుల విషయంలో బడే భాయ్.. చోటే భాయ్ ఇద్దరూ ఒక్కటే..!
- ఆగస్టు 15లోగా ఆరు గ్యారెంటీలు, 13 హామీలు, రుణమాఫీ అమలు చేస్తే రాజీనామాకు సిద్ధం: హరీశ్

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): రుణమాఫీకి ప్రభుత్వం విధించిన షరతులను ఉపసంహరించుకోవాలని, రుణం తీసుకున్న రైతులు అందరికీ రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత టీ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. షరతులు విరమించుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజాపోరాటం చేస్తామని, అసెంబ్లీని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. రుణం తీసుకునేటప్పుడు లేని రేషన్‌కార్డు నిబంధన ఇప్పుడు ఎందుకని ప్రశ్నించారు. పట్టాదారు పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పినట్టుగా రుణమాఫీ చేయాలని, అమలు చేసే దాకా అయ్యే వడ్డీని కూడా ప్రభుత్వమే భరించాలని కోరారు. మంగళవారం ఆయన అసెంబ్లీ మీడియా హాల్‌లో మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రతి రైతుకూ రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి › 6వ పేజీలో

# రేషన్‌కార్డా? పాస్‌పుస్తకమా?

- రుణమాఫీకి ఏది ప్రామాణికమో తెలియక గందరగోళం
- జీవో ప్రకారం రేషన్‌కార్డు ద్వారా కుటుంబం గుర్తింపు
- నిబంధనలకు భిన్నంగా పాస్‌బుక్ ప్రామాణికమన్న సీఎం
- 'కుటుంబం' నిబంధనతో సమస్యలు, కోతలకు అవకాశం
- రేషన్‌కార్డు ఉంటే కుటుంబం మొత్తానికి రూ.2 లక్షలే మాఫీ
- రేషన్‌కార్డు లేకుంటే ఒక్కొక్కరికి రూ.2 లక్షల వరకు మాఫీ?
- అసలు రేషన్‌కార్డు లేనివారికి రుణమాఫీ వర్తిస్తుందా?
- ఒకవేళ వర్తిస్తే.. కార్డు ఉన్నవారి కన్నా.. లేనివాళ్లకే లాభం
- ఇవేం నిబంధనలంటూ ఆర్థిక నిపుణుల ప్రశ్నలు

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): 'రైతు రుణమాఫీ పథకంలో కుటుంబాన్ని గుర్తించేందుకు రేషన్‌కార్డే ప్రాతిపదిక'.. ఇది సోమవారం ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొన్న నిబంధన. 'రేషన్‌కార్డు కాదు.. పాస్‌బుక్ ప్రాతిపదిక'... ఇదీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం కలెక్టర్ల సదస్సులో చెప్పిన మాట. ఈ రెండింటిలో ఏది నిజమో తెలియక రైతులు, వ్యవసాయరంగ నిపుణులు తలలుపట్టుకుంటున్నారు. రుణమాఫీకి ప్రామాణికం రేషన్‌కార్డా? పట్టాదారు పాస్ పుస్తకమా? అనే ప్రశ్నలు తికమకపెడుతున్నాయి. సాధారణంగా ఒకసారి మార్గదర్శకాలు విడుదలైన › 6వ పేజీలో



# ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాల్సిందే

- సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి 3 నెలల్లో చర్యలు తీసుకోవాలి
- మరో 9 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు బీఆర్‌ఎస్ ఫిర్యాదు
- పార్టీ మారాలని డీఎస్పీలు మా ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణ › 5





# పూరీ జగన్నాథ్.. మళ్లీ అదే పైత్యం

- నాడు తెలంగాణ ఉద్యమంపై అక్కసు
- నేడు రాష్ట్ర సాధకుడినే కించపరిచే యత్నం
- కల్లు కంపౌండ్ పాటలో కేసీఆర్ మాటలు
- తెలంగాణ అంటేనే మందుకొట్టుడు అనే పిచ్చి భావన వచ్చేలా చిత్రీకరణ

*హైదరాబాద్ జూలై 16 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ఏర్పాటుకు ముందు అదే పైత్యం.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాతా అదే అక్కసు. ఇప్పటికే తన చిత్రాల ద్వారా తెలంగాణ యాసను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసిన డైరెక్టర్ పూరీ జగన్నాథ్.. తాజాగా మళ్లీ తన పైత్యాన్ని ప్రదర్శించాడు. నాడు తెలంగాణ ఉద్యమంపై అక్కసు వెళ్లగక్కిన పూరీ.. ఇప్పుడు తెలంగాణ సాధకుడినే కించపరిచే కుట్రలకు పూనుకున్నాడు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడ్డ 2012లో పూరి జగన్నాథ్ తన దర్శకత్వంలో పవన్ కల్యాణ్‌తో 'కెమెరామెన్ గంగతో రాంబాబు' సినిమా తీశాడు. ఇది ఓ రాజకీయ నాయకుడికి, రిపోర్టర్‌కు మధ్య జరిగే కథ అని విడుదలకు ముందు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో పూరీ చెప్పుకొచ్చాడు. తీరా విడుదలయ్యాక అది మీడియా కథ కాదు తెలంగాణ ఉద్యమం మీద కక్కిన విషమని తెలంగాణ ప్రజలకు ఇట్టే అర్థమైపోయింది. తెలంగాణ ఉద్యమంపై తనకున్న ఏహ్యభావాన్ని సినిమాలో దుష్టపాత్రలకు* › 5వ పేజీలో








# డీఎస్సీపై హైకోర్టుకు

- నిరుద్యోగుల న్యాయపోరాటం
- గురువారం విచారణకు పిటిషన్
- పరీక్షల ప్రారంభం రోజే విచారణ
- ఏర్పాట్లు పూర్తిచేసిన విద్యాశాఖ



హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని అవిశ్రాంత పోరాటం చేస్తున్న అభ్యర్థులు చివరికి హైకోర్టు మెట్లెక్కారు. పరీక్షలు వాయిదా వేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అభ్యర్థుల తరపున అడ్వకేట్ కే కరుణాసాగర్ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారించనున్నది. పరీక్షలకు ప్రిపేరయ్యేందుకు అభ్యర్థులకు తగిన సమయమివ్వలేదని, సిలబస్ అధికంగా ఉండటంతో అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని, కాబట్టి పరీక్షలు వాయిదా వేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. 18 నుంచే డీఎస్సీ పరీక్షలు ప్రారంభం కానుండటం, హైకోర్టు › 5వ పేజీలో

## ఢిల్లీని తాకిన ఉద్యమ సెగ

## జంతర్‌మంతర్ వద్ద నిరుద్యోగుల ధర్నా

- కొలువుల భర్తీ కోసం మిన్నంటిన నిరసన
- 'రేవంత్ హటావో.. తెలంగాణ బచావో'
- రాహుల్ ఇంటి ముట్టడికి సన్నాహాలు
- డిమాండ్లు నెరవేరేదాకా ఢిల్లీలోనే పోరు

› 5



## శ్రీశైలంలో శివలింగానికి 'నాగా'భరణం

శ్రీశైల మహాక్షేత్రంలో మంగళవారం తెల్లవారు జామున అద్భుతం జరిగింది. క్షేత్రం నుంచి పాతాళగంగకు వెళ్లే పాత రోడ్డు మార్గంలోని వజ్రాల గంగమ్మ ఆలయంలో శివలింగానికి ఓ నాగు పాము చుట్టుకొని పడగ విప్పి దాదాపు రెండుగంటలపాటు అలాగే నిశ్చలంగా ఉండిపోయింది. తొలి ఏకాదశికి ముందు రోజు ఇలా జరగడం శివయ్య లీలేనని భక్తులు చెప్తున్నారు.

– శ్రీశైలం, నమస్తే తెలంగాణ